బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్ రాజేందర్ రెడ్డి

డిప్యూటీ తహసీల్దార్‌గా రాజేందర్ రెడ్డి

మంచాల, ఆగస్టు 5: మంచాల డిప్యూటీ తహసీల్దార్‌గా టి.రాజేందర్ రెడ్డి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. మంచాల డిప్యూటీ తహసీల్దారుగా ఉన్న నరసింహారెడ్డి బదిలీపై వెళ్లగా, అతడి స్థానంలో వికారాబాద్ జిల్లాలో పనిచేసిన రాజేందర్ రెడ్డి మంచాలలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించనున్నట్లు చెప్పారు.

చేవెళ్ల మండల ప్రత్యేక అధికారిగా విజయలక్ష్మి

చేవెళ్ల టౌన్, ఆగస్టు, 5: చేవెళ్ల మండల ప్రత్యేక అధికారిగా డి ఎం సివిల్ సప్లై రంగారెడ్డి జిల్లా మేనేజర్ విజయలక్ష్మి సోమవారం చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఎంపీడీవో హిమాబిందు, ఎంపీవో విఠలేశ్వర్, సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ ఆమెను సన్మానించారు.

ఆలయంలో ఎమ్మెల్యే యాదయ్య పూజలు

షాబాద్, ఆగస్టు 5: శ్రీశైలంలోని మల్లికార్జున స్వామిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య దర్శించుకుని పూజలు చేశారు. అంతకుముందు శ్రీశైలం ఆలయ ఈవో పెద్దిరాజు, అధికారులు, ఆలయ అర్చక స్వాములు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు.

స్వచ్ఛత.. పచ్చదనంతో ఆరోగ్యం

గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం ప్రారంభం

పరిసరాల శుభ్రత, మొక్కల పెంపకంపై అవగాహన ర్యాలీ చేపట్టిన ప్రజాప్రతినిధులు

మొయినాబాద్‌లోని చిలుకూరు గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

మొయినాబాద్, ఆగస్టు 5 : స్వచ్ఛత.. పచ్చదనంతో ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంటుందని మండల ప్రత్యేక అధికారి, హార్టికల్చర్ అడిషనల్ డైరెక్టర్ కె కిషన్‌రావు అన్నారు. సోమవారం మొదటి రోజు గ్రామ ప్రత్యేక అధికారి సంధ్య ఆధ్వర్యంలో చిలుకూరు గ్రామంలో ప్రజలకు స్వచ్చత...పచ్చదనంపై అవగాహన కల్పించారు. మండల పరిధిలోని చిలుకూరు, కేతిరెడ్డిపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు స్వచ్చత, పచ్చదనంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అదే విధంగా బాకారం, అజీజ్ నగర్ గ్రామాల్లో తహసీల్దార్ గౌతంకుమార్, ముర్తుజాగూడ గ్రామంలో వ్యవసాయ అధికారి రాగమ్మ, సురంగల్‌లో ఎంపీవో వెంకటేశ్వర్‌రెడ్డిలు స్వచ్చత..పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. చిలుకూరులో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి కిషన్‌రావు మాట్లాడుతూ 5 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం రవీందర్, ఏపీవో సుశీల కార్యక్రమంలో గ్రామాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామాల్లో స్వచ్ఛదనం..

షాద్‌నగర్ రూరల్ : ఫరూఖ్‌నగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయా గ్రామాల అధికారులు చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో స్వచ్ఛదనం పచ్చదనం పై అవగాహన ర్యాలీ నిర్వహించి పారిశుధ్య పనులను విస్తృతంగా చేపట్టి చెత్తాచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అధికారులు, మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంరూరల్ : ఇబ్రహీంపట్నం మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించింది. మొదటిరోజు గ్రామాల్లో మొక్కలు నాటడం, పరిసరాల శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపోల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటమ్మ పాల్గొని మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా పరిసరాలను శుభ్రం చేయటంతో పాటు ఇతర కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే, ఆయా గ్రామాల్లో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

అందుగుల గ్రామంలో..

మాడ్గుల : మండలంలోని అందుగుల గ్రామంలో మరియు వివిధ గ్రామల్లో అధికారులు మరియు నాయకులు కలసి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలోని మాజీ సర్పంచ్ రాజు, కార్యదర్శి వెంకటేశ్, నిరంజన్, లక్ష్మణ్ మూర్తి, సైదమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్ : స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్‌పూర్ గ్రామంలో సోమవారం ర్యాలీ నిర్వహించి ప్రత్యేక అధికారి, తహసీల్దార్ రవీందర్ దత్తు మొక్కలు నాటారు. అనంతరం గాయత్రినగర్ శ్రీ సాయి బాబా మందిరం వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, గ్రామ పెద్దలు బాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ యాదయ్య, తుమ్మలపల్లి భూపాల్ రెడ్డి, నరసింహ ముదిరాజ్, బూస కుమార్ ముదిరాజ్, పంచాయతీ కార్యదర్శి సూరిబాబు తో పాటు పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

కొత్తూరు : స్వచ్ఛదనం పచ్చదనంతో కొత్తూరు పచ్చబడాలని మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అంతేకాకుండా పశు వైద్య కేంద్రంలో పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ , మండల వైద్యాధికారి హరికిషన్, వెటర్నరీ డాక్టర్ స్ఫూర్తి, నాయకులు బండి శ్రవణ్, మెప్మా , ఐసీడీఎస్, మెడికల్ మున్సిపల్ తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఇనుములనర్వలో..

కొత్తూరు మండలంలోని ఇనుములనర్వలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి, ఆయా శాఖల అధికారులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, పాల్గొన్నారు.

షాబాద్ : షాబాద్ మండల కేంద్రంలో ఎంపీడీవో అపర్ణతో కలిసి స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని షాబాద్ మండల ప్రత్యేక అధికారి కొప్పుల విజయ్ కుమార్ రెడ్డి సోమవారం ర్యాలీ చేపట్టి ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని 41 గ్రామపంచాయతీలు ఈ కార్యక్రమాన్ని ర్యాలీల ద్వారా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, ఏపీఎం వీరాసింగ్, పంచాయతీ కార్యదర్శి అనిత, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏలు పాల్గొన్నారు.

షాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బందికి సూచనలు ఇస్తున్న మండల ప్రత్యేక అధికారి విజయ్‌కుమార్ రెడ్డి, ఎంపీడీవో అపర్ణ

చేవెళ్ల రూరల్ : టంగటూరులో మొక్కలు నాటుతున్న శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

కడ్తాల్ : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విరివిగా మొక్కలు నాటాలని మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామేశ్వరిదేవి, ఎంపీడీవో సుజాత, పంచాయతీ కార్యదర్శి అల్లాజీ, హెచ్ఎం జంగయ్య, ఏపీఎం రాజేశ్వరి, నాయకులు పాండు, రాజేశ్, రాజేందర్‌గౌడ్, నరేశ్, శ్రీనివాస్, రమేశ్, శేఖర్ పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీ పరిధి తట్టి అన్నారంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో కలిసి ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ చెవుల స్వప్న, వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

చేవెళ్ల టౌన్ : చేవెళ్ల మండల కేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆర్డీవో సాయిరాం, గ్రామ ప్రత్యేక అధికారి కృష్ణయ్య విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో హిమాబిందు, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాములు, మాజీ ఉప సర్పంచులు శ్రీనివాస్‌యాదవ్, యాదయ్య, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ఎంపీవో విఠలేశ్వర్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆమనగల్లులో ర్యాలీ

ఆమనగల్లు : ఆమనగల్లు మున్సిపాలిటీలోని గ్రామాల్లో శ్రమదానం, మొక్కలు నాటే కార్యక్రమం, ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిధిలో ఎంపీడీవో ఆధ్వర్యంలో, మున్సిపాలిటీలో కమిషనర్ వసంత ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో ముందుగా గాంధీజీ విగ్రహానికి పూల మాల వేసి దాదాపు 600 మందితో ర్యాలీ నిర్వహించారు. మున్సిపాలిటీ కమిషనర్ వసంత ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లాస్టిక్ వాడకం వలన జరిగే అనర్థాలు –వన మహోత్సవం అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి అనంతరం విద్యార్థులచే మానవహారం, ర్యాలీ నిర్వహించారు. కార్యాక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, మండలలోని వివిధ శాఖల అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

చేవెళ్ల, శంకర్‌పల్లిలో..

చేవెళ్ల రూరల్ : చేవెళ్ల మండల పరిధిలోని గ్రామాలు, శంకర్‌పల్లి మున్సిపల్ గ్రామాల్లో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు హిమబిందు, వెంకయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి పాల్గొని విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో ఎంపీవో విఠలేశ్వర్‌జీ, మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్, డీఆర్‌డీఏ డీపీఎం నిర్మల, శంకర్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్లు, ఏపీఎం భీమయ్య, ఏపీవో నాగభూషణం, టీఏ యాదయ్య, సీసీ అనంతయ్య, మాజీ సర్పంచ్‌లు విజయలక్ష్మీనర్సింహులు, గోపాల్, మాజీ ఉప సర్పంచ్‌లు వెంకటేశ్, సత్యనారాయణ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, శివకుమార్ పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ నరేందర్

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

షాద్‌నగర్‌టౌన్, ఆగస్టు 5 : స్వచ్ఛదనం.. పచ్చదనంతోనే షాద్‌నగర్ పట్టణం మరింత సుందరంగా మారుతుందని ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమ ర్యాలీని సోమవారం మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ స్వచ్ఛత అందరి బాధ్యతన్నారు. వ్యక్తిగత శుభ్రతను పాటించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంట్లోని చెత్తాచెదారం చెత్త సేకరణ వాహనాల్లో వేయాలని, తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించాలన్నారు. పచ్చదనాన్ని తలపించేలా ప్రతి ఇంటి వద్ద మొక్కలను నాటాలన్నారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ విశ్వం, కౌన్సిలర్లు సర్వర్‌పాషా, గౌస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, నాయకులు యాదయ్య, గోపాల్, నందకిషోర్, రఘు, బస్వం, రాములు, జమ్రుత్‌ఖాన్, దిలీప్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

పేద ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని 210మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ కళాశాల ప్రిన్సిపాల్ మంజుల, సామాజిక సేవకుడు శ్యామ్ సుందర్ ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు.కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ వెంకట్రామారెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, నాయకులు బాబార్‌ఖాన్, చెన్నయ్య, శ్రీకాంత్, బాల్‌రాజ్, దర్శన్, చంద్రశేఖర్, రాజేందర్, ఖదీర్ పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

మొయినాబాద్, ఆగస్టు 5 : హనుమాన్ దేవాలయంలో చోరీకి పాల్పడి హుండీ పగుల గొట్టి నగదును అపహరించిన ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దామంగళారం గ్రామ పంచాయతీ పరిధిలోని విజయనగర్ కాలనీ లో ఉన్న సంకట విమోచన ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి 12 గంటలకు చోరీ జరిగింది. సోమవారం ఉదయం భక్తులు ఆలయానికి వెళ్లి చూడగా హుండీ పగులగొట్టినట్లుగా కనిపించింది. సీసీ కెమెరాలు పరిశీలించగా పెద్దమంగళారం గ్రామానికి చెందిన బాలు అనే వ్యక్తి దొంగతనం చేసినట్లుగా గుర్తించి గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి విద్యార్థికి జేఈ టీకాలు వేయించాలి

చిన్నారికి వ్యాక్సిన్ ఇస్తున్న వైద్య సిబ్బంది

చేవెళ్ల టౌన్, ఆగస్టు 5: మెదడువాపు వ్యాధి నివారణ కోసం జేఈ వ్యాక్సిన్ ను వేయించాలని చేవెళ్ల మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు, మాజీ సర్పంచ్‌బండారి శైలజ ఆగిరెడ్డి తెలిపారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు మెదడు వాపు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... 9 నెలల పిల్లల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు జేఈ వ్యాక్సిన్ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల పంచాయతీ సెక్రటరీ రాఘవేందర్, ఏఎన్ఎం స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్స్ ప్రవీణ, ఉమా రాణి, ఆశ కార్యకర్తలు, ఐకేపీ స్వరూప, రాణి పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు

చేవెళ్ల రూరల్, ఆగస్టు 5 : చేవెళ్ల మండల పరిధి ధర్మసాగర్ గ్రామ సమీపంలో ఉన్న బంగారు మైసమ్మ ఆలయంలో అంతారం గ్రామానికి చెందిన భక్తులు ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించారు. సోమవారం అమ్మవారికి మహిళలు బోనాలతో వచ్చి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని వారు కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు టి.వెంకటేశ్, మహేందర్, శేఖర్, కృష్ణ శివ, సుజాత, వినోద, రోజ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతో వ్యాధినిరోధక శక్తి

బస్తేపూర్ అంగన్‌వాడీలో తల్లి పాల ప్రాముఖ్యతను వివరిస్తున్న ప్రత్యేక అధికారి తులసి

కడ్తాల్, ఆగస్టు 5: తల్లిపాలతో బిడ్డలో వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుందని అంగన్‌వాడీ టీచర్లు సునీత, మాధురి, సౌజన్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని చరికొండ గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లు తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తల్లి పాల ప్రాముఖ్యతను వారు వివరించారు. పుట్టిన గంటలోపు శిశువుకు ముర్రుపాలు తాగించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధికారి నిఖిల, పంచాయతీ కార్యదర్శి సయ్యద్ పాషా, మాజీ సర్పంచ్ భారతమ్మ, మాజీ ఎంపీటీసీ రాములుగౌడ్, భీష్మాచారి, వీవోఏలు శ్రీలత, జంగయ్య, ఆశవర్కర్లు బుచ్చమ్మ, వరలక్ష్మీ, సరోజిని, ఎస్ఎంసీ చైర్మన్ భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం

చేవెళ్ల రూరల్ : తల్లి పాలు బిడ్డకు ఎంతగానో మేలు చేస్తాయని బస్తేపూర్ గ్రామ ప్రత్యేక అధికారి తులసి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం బస్తేపూర్ గ్రామంలోని అంగన్‌వాడీలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె పాల్గొని బాలింతలు, గర్భిణులకు తల్లి పాల ప్రాముఖ్యత, పోషకాహారంపై వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్వప్న, ఆశ వర్కర్ మాలతి, మాజీ సర్పంచ్ నర్సింలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి యువత పాటుపడాలి

వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న ఏసీపీ తదితరులు

ఇబ్రహీంపట్నం రూరల్, ఆగస్టు 5 : దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు, నైపుణ్యం అవసరం అని, దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువత సొంతమని ఇబ్రహీంపట్నం ఏసీ పీ కేపీవీ రాజు అన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన డ్రగ్స్, గంజాయి రహిత అవగాహన పోస్టర్స్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ మారుమూల గ్రామాలకు పట్టణాలకు వ్యాప్తి చెందడం అత్యంత ఆందోళన కలిగించే విషయమని అన్నారు. యువకులు, చిన్నారులకు ఈ మాదక ద్రవ్యాలను అలవాటు చేస్తున్నారనీ, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్నా, డ్రగ్స్ వినియోగం తగ్గడం లేదని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేస్తుందన్నారు. దుకాణదారులకు డ్రగ్స్, గంజాయి అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బస్తీలలు, గ్రామాల్లో అవగాహన కల్పించి యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి అన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.జగన్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆలంపల్లి జంగయ్య, చెనమోని రాఘవేందర్, యాదగిరి, మున్సిపల్ నాయకులు మహమ్మద్ సయీఫ్, యాదగిరి పాల్గొన్నారు.

ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

యాచారం, ఆగస్టు 5: మండలంలోని నల్లవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 2014–15వ బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని సోమవారం నల్లవెల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించిన అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో నిందితుల అరెస్ట్

చేవెళ్ల రూరల్, ఆగస్టు 5 : శంకర్‌పల్లి మండలం మోకిలాలోని బాలాజీ మొబైల్ షాప్‌లో జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. లంగర్ హౌస్ పరిధిలోని ప్రశాంత్ నగర్‌కు చెందిన మేక దుర్గారెడ్డి(33) అలియాస్ దుర్గ అలియాస్ డేవిడ్ కారు డ్రైవర్‌గా, రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్ పరిధిలోని అస్మైల్ దర్గాలో నివాసం ఉండే కర్ణాటకలోని గుల్బర్గ ప్రాంతానికి చెందిన షేక్ మహబూబ్(31) కూలీ పనులు చేస్తుంటారు. జూలై 25న అర్ధ రాత్రి బాలాజీ మొబైల్ షాపులో దొంగతనం చేశారు. షాప్ యజమాని జీవన్ కమావత్ ఉదయం వచ్చి చూడగా, తాళం పగులగొట్టి ఉండడం గమనించాడు. లోపలికి వెళ్లి చూడగా.. 30 సెల్ ఫోన్లు, ఒక ల్యాప్ టాప్, రూ.4.08 లక్షలు చోరీకి గురైనట్లు గుర్తించి మోకిలా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు దర్యాప్తు ప్రారంభించగా, రాజేంద్రనగర్ సీపీఎస్ ఇన్‌స్పెక్టర్ సంజయ్ కుమార్, నార్సింగి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సహకారంతో దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను ఆగస్టు 4న లంగర్ హౌస్‌లో గుర్తించి అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.1.20 లక్షలు, 14 సెల్ ఫోన్లు, ల్యాప్ టాప్‌తో పాటు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని కోర్టులో హాజరు పరిచి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.

బీఆర్ఎస్ నేతకు పరామర్శ



నందిగామ, ఆగస్టు 5: షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నేత నారాయణరెడ్డి తల్లి తిరుమలమ్మ అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. కాగా, సోమవారం మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ మంద జగన్నాథం, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీలు నవీన్‌కుమార్‌రెడ్డి, సురభివాణీదేవి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్ పలువురు బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

షాబాద్, ఆగస్టు 5: ప్రభుత్వం రేషన్ కార్డు ప్రతిపాదన తొలగించి రైతులందరికీ రుణమాఫీ చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు దండు యాదవరెడ్డి అధ్యక్షతన రైతు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తున్నప్పటికీ, అనేక మంది రైతులు రుణమాఫీ పరిధిలో ఉన్నప్పటికీ వివిధ కారణాలు చూపుతూ రుణమాఫీ చేయడం లేదని తెలిపారు. రుణమాఫీలో ఉన్న రైతులకు అసలు మాత్రమే చెల్లించి, వడ్డీ చెల్లించకపోవడం సరైంది కాదన్నారు. రూ. 2లక్షల లోపల ఉన్న రైతులకు అసలు వడ్డీ కూడా ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేసి వెంటనే పంటలన్నిటికీ బీమా పథకం కల్పించాలని కోరారు. భూ సర్వేల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు దరఖాస్తుల సీనియారిటీ ప్రకారం సర్వే చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, భారతీయ కిసాన్ సంఘ్‌సభ్యులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ బద్యానాథ్‌చౌహాన్

కడ్తాల్, ఆగస్టు 5: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వ్యసనాలకు అలవాటైతే భవిష్యత్ అంధకారమవుతుందని ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యానాథ్‌చౌహాన్ అన్నారు. నాటుసారా తయారీపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కఠిన నిర్ణయాలపై, సోమవారం కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో ఆమనగల్లు ఎక్సైజ్ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నాటుసారా తయారు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమనగల్లు ఎక్సైజ్ పరిధిలోని ఫంక్షన్‌హాల్స్, రిసార్టులు, ఫాంహౌస్‌లో మద్యం సేవించడానికి, ఎక్సైజ్ శాఖ నుంచి ఈవెంట్ పర్మిట్ తీసుకోవాలని, లేని పక్షంలో మద్యాన్ని సీజ్ చేయడంతోపాటు నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఫంక్షన్‌హాల్స్‌ని బ్లాక్ లిస్ట్‌లో చేరుస్తామని వివరించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు రాందాస్, శివ, లక్ష్మణ్, ఎస్ఐలు కృష్ణప్రసాద్, అరుణ్‌కుమార్, స్వప్న, హెచ్‌సీ శంకర్, ఈసీలు దశరథ్, బాబు, నర్సింహ, లోక్యా, శ్రీజ, ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్టు 5 : తట్టి అన్నారం గ్రామంలోని సర్వే నం 73లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ మండల సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ రవీందర్‌దత్తుకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. కబ్జాలకు పాల్పడుతున్న వారి పై చర్యలు తీసుకొని వెంటనే ప్రభుత్వ భూమి రక్షించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ, నాయకులు వరకాల ముత్యాలు, శివకుమార్ ఉన్నారు.